730) రామక్రియ

ప॥ ఇదె శిరసు మాణిక్యమిచ్చి పంపె నీకు నాకె। అదనెరిగి తెచితిని అవతరించవయ్యా॥

చ॥ రామ నిను బాసినీ రామ నేజూడగ నా-।రామమున నిను పాడె రామ రామయనుచు।
ఆమెలుత సీత అని అపుడు నే దెలిసి। నీ ముద్ర ఉంగరము నేనిచ్చితిని॥

చ॥ కమలాప్తకులుడ నీ కమలాక్షి నీ। పాద కమలములు తలపోసి కమలారి దూరె।
నెమకి ఆ లేమను నీ దేవి అని తెలిసి। అమరంగ నీ సేమమటు విన్నవించితిని॥

***



***

చ॥ దశరథాత్మజ నీవు దశ శిరుని జంపి। ఆ దశనున్న చెలి కావ దశ దిశలు పొగడ।
రసికుడ శ్రీవేంకట రఘు వీరుడా నీవు। శశిముఖి చేకొంటివి చక్కనాయె పనులు॥